జగన్‌ది ఆటవిక రాజ్యం : మాజీ మంత్రి కళా వెంకటరావు

విశాలాంధ్ర-రణస్థలం : ముఖ్యంత్రి జగన్ పరిపాలన ఆటవికరాజ్యం పరాకాష్టకు చేరిందని మాజీ మంత్రి, ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కిమిడి కళా వెంకటరావు ఆరోపించారు. మంగళవారం మండలకేంద్రంలో ఉన్న టీడిపి కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం ప్రజాస్వామ్య బాటలో నడవటంలేదని మూర్ఖులు పదవిలో..మంచోల్లు జైల్లో ఉంచారని దుయ్యబట్టారు. 35 రోజుల్లో ఒక్క ఆదారం కూడా చూపించలేకపోయారని చంద్రబాబు నాయుడుని అక్రమంగా ఈ ప్రభుత్వం అరెస్టు చేసిందని మండిపడ్డారు. వైసీపి పాలనలో వ్యవస్థలన్నీ నాసనం చేసి నరమేధం చేస్తున్న జగన్‌కు ప్రజలే రాబోయే రోజుల్లో బుద్ది చెబుతాన్నారు. ప్రజలు ప్రాదమిక హక్కులను రాష్ట్రంలో ఎక్కడా లేవన్నారు. 144 సెక్షన్ కేవలం ప్రతి పక్షాలకే వర్తిస్తున్నాయని...వైకాపాకు వర్తించవా అని ఆయన ప్రశ్నించారు. జగన్ చరిత్ర తెలుసుకోవాలని హితవు పలికారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ దేశమని గుర్తిచేశారు. ఇలాగే పాలిస్తే ప్రజలే రాజ్యాంగాన్ని రాష్ట్రాన్ని కాపాడుకుంటారన్నారు. యువగళం పాదయాత్ర చూసి భయపడి నారా లోకేష్ సిఐడితో తప్పుడు కేసులు పెట్టి విచారిస్తున్నారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన టీడిపియే విజయం సాదిస్తున్నారు. ఈ సమావేశంలో నాయకులు శ్యామలరావు, సురేష్, లక్ష్మణరావు, ఆనందరావు, భానోజీ నాయుడు,కనకారావు, రామారావు, ఆదినారాయణ, పోలీసు, రమేష్, శ్రీను, అప్పారావు, హేమంత్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎక్స్‌లెన్స్ అవార్డులు అందజేత

విశాలాంధ్ర-అరసవల్లి: విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచిస్థాయికి చేరుకోవాలని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. డాక్టర్ దానేటి శ్రీధర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 37మంది విద్యార్థులకు ఎక్సలెన్సీ అవార్డులు అందించారు. ఇంజి నీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ వృత్తి విద్యాకోర్సుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.1.50 లక్షలు శ్రీధర్ చేతులమీదుగా మంగళవారం నగరంలో గల మెడికవర్ హాస్పటల్ వద్ద అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరూ ఉన్నత స్థానాల్లోకి ఎదగాలని, అలాగే సమాజానికి ఉపయోగపడేలా పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. అలాగే తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవిస్తూ వెలగాలని ఆయన తెలిపారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని ఆ సమయాన్ని పుస్తకాలకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ తులసీరావు, ప్రముఖ విద్యావేత్త జామ భీమశంకర్, పి.అప్పలనాయుడు, జగన్, రమణమూర్తి, మోహన్ తది తరులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-పొందూరు : మండలం తాడివలస ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9వ, 10వ తరగతి మెరిట్ విద్యార్థులకు విశాఖపట్నంలో నివాసం ఉంటున్న జుత్తు సింహాచలం సౌజన్యంతో ఎస్.సి.ఇ.ఆర్.టీ తయారు చేసిన స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందిచారు గణితం, సైన్స్‌కు సంబంధించిన ఈ స్టడీ మెటీరియల్‌ను పోస్టల్ శాఖ ద్వారా పంపించారని పాఠశాల హెచ్ఎం బల్ల కంటయ్య తెలిపారు.గత రెండు సంవత్సరాల నుంచి ఈ విధంగా స్టడీ మెటీరియల్ పుస్తకాలను మెరిట్ విద్యార్థులకు పంపిణీ చేస్తూ వస్తున్నారని ఆయన అన్నారు. సైన్సు, గణితానికి సంబంధించిన పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడంపట్ల సైన్సు ఉపాధ్యాయులు రావాడ పాపారావుమాస్టర్,సాయికుమార్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పూజారి హరిప్రసన్న, చౌదరి వేణుగోపాల్ తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలు పెంచాలి

- రద్దు చేసిన పాసెంజర్ లను పునరుద్దించాలి
- టికెట్ ధరలను సామాన్యులకు అందుబాటులో ఉంచాలి
- అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) డిమాండ్...

విశాలాంధ్ర-ఆమదాలవలస: కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో రద్దు చేసిన పాసింజర్ రైళ్లను తిరిగి వెంటనే పునరుద్దించాలని, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలను పెంచాలని, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు. ఈమేరకు శ్రీకాకుళం రైల్వే స్టేషన్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్న రైల్వేశాఖ ప్రతిరోజు దేశంలో వివిధ ప్రాంతాలకు కోట్లాది మంది ప్రజలు వారి భద్రతకు ప్రాధా న్యత ఇస్తుందని, ప్రమాదాలు జరగకుండా నిరంతరం రైల్వే సిబ్బంది కృషి చేస్తుందని వారు అన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రైల్వే స్టేషన్ మేనేజర్‌తో మాట్లాడుతూ పాసింజర్ రైళ్లను తిరిగి పునః ప్రారంభించాలని, ఎక్స్‌ప్రెస్ రైలులో రిజర్వేషన్ బోగీలే ఎక్కువ ఉన్నాయని దీనివలన పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కావున ఎక్స్‌ప్రెస్ రైలులో జనరల్ బోగీలు పెంచాలని, వందే భారత్ రైలులో ప్రయాణం చేయాలంటే విమాన స్థాయి ధరలు ఉన్నాయని కావున వందేభారత్ రైలలో టికెట్ ధరలను సామాన్య లకు అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ రంగ సంస్థగానే రైల్వేను కొనసాగించాలని కోరుతూ పలు డిమాండ్లతో కలిగిన వినతి పత్రాన్ని శ్రీకాకుళం రైల్వే స్టేషన్ మేనేజర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు కృష్ణారావు, రాజారావు, గణేష్, నాగేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించకుంటే ప్రజా ఉద్యమాలు చేపడతాం

సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర-గార: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల బాధితులతో సామాన్యుల నడ్డి విరుస్తున్నారని, సర్దుబాటు చార్జీల బాదుడితోపాటు స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో ప్రజలు కుదేలవుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి ఆరోపించారు. గార రూరల్ మండలం రామచంద్రాపురం గ్రామంలోని మంగళవారం విద్యుత్ చార్జీల పెంపుదల తీరుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల్ని కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. విద్యుత్ బిల్లులు చూడగానే ప్రజలకు షాక్ కొడుతోందని,పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారని అన్నారు. విద్యుత్ వాడకం పెరగకపోయినా ప్రభుత్వం ఒకేసారి సర్దుబాటు చార్జీల పేరుతో మూడు పోట్లు పొడిచిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కయి ప్రజలకు కరెంట్ షాక్ ఇస్తున్నాయన్నారు. గత సంవత్సరం కరెంటు చార్జీలు పెంచి రూ.1400 కోట్ల భారం మోపిందని, స్లాబులు మార్చేశారని, ప్రజల కళ్ళు కప్పి గత 10 ఏళ్ల నుంచి వాడుకున్న కరెంటుకు అప్పుడే బిల్లులు కట్టినప్పటికీ, మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా రూ.6 వేల కోట్ల భారం వేశారని ఆరోపణలు చేశారు. గత నాలుగేళ్లలో రూ.25 వేల కోట్ల విద్యుత్ భారాలను ప్రజల నెత్తిన మోపారని,ఈ నెల బిల్లులో 2014 సంవత్సరంలో వాడుకున్న కరెంటుకు మళ్ళీ యూనిట్ 20 పైసలు, 2021 మే నెలలో వాడిన విద్యుత్తు యూనిట్కు మరో 20 పైసలు, 2023 ఏప్రిల్ నెలలో ఉపయోగించిన కరెంటుకు యూనిట్కు 40 పైసలు కలిపి మొత్తం యూనిట్కు 80 పైసలు చొప్పున జనం నెత్తిన గుదిబండ మోపారన్నారు. గతంలో రెండేళ్ళకో, మూడేళ్లకో కరెంట్ చార్జీలు పెంచేవారని, మోడీ ప్రభుత్వ ఆదేశాలకు లొంగిన జగన్ ప్రభుత్వం ఇక ప్రతి నెల వంటగ్యాస్ లాగానే కరెంటు చార్జీలు కూడా పెంచడానికి ఆదేశాలు ఇచ్చేశారని అన్నారు. కరెంట్ బిల్లులే కాకుండా ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు చార్జీలు ఇలా రకరకాల పేర్లు పెట్టి జనాన్ని పీల్చివిప్పి చేస్తున్నారని,అసలు చార్జీలకంటే కొసరు చార్జీలు ఎక్కువయ్యాయని అన్నారు. ఇప్పటికైనా పెంచిన చార్జీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించకుంటే ప్రజా ఉద్యమాలు చేవడతామని హెచ్చరించారు. ఆయనతోపాటు సిపిఐ టౌన్ కార్యదర్శి డోల శంకరరావు, సిఐటీయు జిల్లా గౌరవ సలహాదారు చిక్కాల గోవిందరావు ఉన్నారు.

జేఆర్ పోలీస్ స్టేషన్‌ను డీఐజీ తనిఖీ

విశాలాంధ్ర-రణస్థలం : మండలం జేఆర్ పోలీస్ స్టేషన్‌ను, వార్షిక తనిఖీల్లో భాగంగా విశాఖ రేంజ్ డీఐజీ ఎస్.హరికృష్ణ మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ ఆవరణను శుభ్రంగా ఉంచాలని అన్నారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న కేసులు వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట జిల్లా ఎస్పీ రాధిక. సిఐ ఆదాం. ఎస్సై రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు : ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా

విశాలాంధ్ర-పలాస : 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వ్యవస్థలను అడ్డుపెట్టుకొని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారని దీనికి భయ పడేది లేదని ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా అన్నారు. మంగళవారం పలాస టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్కిల్ డవలప్‌మెంట్, ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఫైబర్‌గ్రిడ్ కేసులంటూ ఒకదాని తరువాత మరొకటి పెట్టారని, అయినా చంద్రబాబునాయుడు ధైర్యంగా ఉన్నారని అన్నారు. తెలుగుదేశం హయాంలో 6 లక్షల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందంటూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డితో సహా వైసీపీ నేతలంతా ఆరోపించారని, వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల అయినా ఒక్క అవినీతి కూడా నిరూపించలేకపోయారని అన్నారు. తెలుగుదేశం పాలనలో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డవలప్‌మెంట్ ఏర్పాటు చేశారని, అయితే జగన్ రాజకీయ కక్షతోనే దానిని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా చేశారని అరోపించారు. చంద్రబాబునాయుడుపై పెట్టిన స్కిల్ కేసుకు సంబంధించి రిమాండ్ రిపోర్టులో 145.37 కోట్ల రూపాయలని, మరో పేజీలో 270 కోట్లని, మరో పేజీలో ఈ సొమ్ము అంతా ఎటు పోయిందో ఎవరి ఖాతాలోకి వెళ్లిందో తెలియదని సిఐడి అధికారులు చెప్పడం మేధావులంతా గమనిస్తున్నారని అన్నారు. ఫైబర్ నెట్‌పై 280 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందని, అయితే 900 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని వైసీపీ ప్రభుత్వం ఆరోపించడం అబద్దమని కొట్టిపారేశారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు నెలకు కేవలం 149 రూపాయలకే ఇంటికి ఇంటర్‌నెట్, ఫోన్, టీవీ ఛానల్ సౌకర్యం కల్పించిందని గుర్తు చేశారు. ఫైబర్‌నెట్ అండర్ గ్రౌండ్ కేబుల్స్ కోసం 5వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేస్తే అంత ఖర్చు పెట్టకుండా కేవలం కరెంట్ స్తంభాలు వినియోగించుకొని కేవలం 330 కోట్ల రూపాయలతోనే ఫైబర్ గ్రీడ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో ఎలాంటి అవినీతి జరగకున్నా కేవలం రాజకీయ కక్ష దురాలోచనతోనే వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు మోపారని అన్నారు. వ్యవస్థలను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తన చేతుల్లో పెట్టుకొని చంద్రబాబునాయుడకు బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దళితుడ్ని హత్య చేసి డోర్ డెలివిరి చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు బెయిల్ ఇప్పించి బయటకు తేచ్చారని గుర్తు చేశారు. లక్షల కోట్ల అవినీతి చేసిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి బయట తిరుగుతున్నారని, నిరపరాది చంద్రబాబు నాయుడు చెరశాలలో ఉంటున్నారని, వైసీపీ అరాచక పాలనకు కాలం చెల్లిందన్నారు. చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒక్కటి కూడా నిరూపించకోలేరని అన్నారు. సమావేశంలో వజ్జ బాబూరావు, విఠల్, గాలి క్రిష్ణారావు, లొడగల కామేష్‌యాదవ్, గురిటి సూర్యనారాయణ, మల్లా శ్రీనివాసరావు, టంకాల రవిచంద్రగుప్తా, బడ్డ నాగరాజు, కుత్తుమ లక్ష్మణకుమార్, నాబెల్లి శ్రీనివాసరావు, అవుగాన దశరథలు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

- టీడీపీ యువనాయకులు, ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజారోగ్యానికి భద్రత లభిస్తుందని, ప్రతిఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని టీడీపీ యువనాయకులు, ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. రూరల్ మండలంలోని కిష్టప్పపేట గ్రామ సచివాలయంలో మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలో జరుగుతున్న ఉపాధిహామీ పనులు, జాబ్‌కార్డు పంపిణీ తదితర కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శంకర్ డస్ట్‌బిన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరు చేయడం చేసి కార్మికులకు అందించినట్లైతే వారు తడి చెత్తను వర్మీ కంపోస్టుకు తరలిస్తారన్నారు. లేకుంటే తడి చెత్తను వేరుగా ఉంచడం వల్ల సేంద్రియ ఎరువులను తయారు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. చెత్త రహిత పంచాయతీగా మార్చు దిశగా అధికారులు పనిచేయాలని, నిత్యం చెత్త గురించిన స్వచ్ఛత, చెత్త నిర్వహణ, చెత్త పునర్వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజల్లో స్వచ్ఛత పై స్పష్టమైన అవగాహన, చైతన్యం తేవాలని చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరికీ స్వచ్ఛ అవగాహన అవసరమని చెప్పారు. ఇచ్చిన డస్ట్ బిన్లను తడి, పొడి చెత్తను వేరుచేసి అందించేందుకు వినియోగించాలని కోరారు. అలాగే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సీతారాం, సెక్రెటరీ పవన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ అరసవిల్లి లక్ష్మి నారాయణ, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యుపిసి షెడ్లు రైతులకు ఉపయోగకరంగా ఉండాలి

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలంలోని కొండవలస గ్రామంలో గల ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ నూ ఈవో పి ఆర్ డి జెన్నీ ఆనందరావు సందర్శించారు. షెడ్ నిర్వాహణ సంబంధించిన విషయాలను ఆరా తీశారు. సచివాలయం సిబ్బంది ఎప్పటికప్పుడు రైతులకు ఉపయోగకరంగా ఉండే విధంగా షెడ్ నిర్వహణ ఉండాలని అన్నారు.

అభివృద్ధి వైపు పోలాకి ప్రభుత్వ కళాశాల : ప్రిన్సిపాల్ గోవిందరావు

విశాలాంధ్ర-పోలాకి: ఎంతో ఉత్సాహంతో కొనసాగుతున్న పోలాకి ప్రభుత్వ కళాశాల అభివృద్ధి వైపు నడుస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె గోవిందరావు తెలిపారు. మంగళవారం పోలాకి ప్రభుత్వ జూనియర్ కళాశాల తన ఛాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన నాడు నేడు పథకం ద్వారా కళాశాల భవనాలు ప్రాంగణం రూపు మారిందని అన్నారు. తమ కళాశాలకు ప్రభుత్వం వెచ్చించిన కోటి 27 లక్షల రూపాయలతో చేపట్టిన పనులు సంతృప్తినిచ్చా యన్నారు. గతంలో పూర్తిస్థాయిలో మరుగుదొడ్లు లేక ఇబ్బందులు ఎదురుకున్న విద్యార్థుల కోసం నేడు బాలురు బాలికలకు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం అన్ని బోధన తరగతి గదులుకు ప్యాన్లు సౌకర్యం చేపట్టడం చాలా సంతోషకరమని అన్నారు. 7 లక్షల రూపాయలతో తమ ప్రాంగణంలో విద్యార్థుల కోసం ఆర్వో వాటర్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.తమ విద్యా సంస్థలో ప్రథమ సంవత్సరం 105 మంది ద్వితీయ సంవత్సరం 130 మంది విద్యార్థులతో బోధన జరుగుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సాంకేతిక విద్య బోధనలో సిఈటి ఈటి ఈఈటీ వంటి తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 9:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగిన బోధనలో పూర్తిస్థాయిలో సిబ్బంది ఉన్నట్లు చెప్పారు. గడిచిన ఏడాదిలో 60 శాతం ఉత్తీర్ణత సాధించునట్లు చెప్పారు. ఇందుకు నడుస్తున్న విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించుటకు తమ సిబ్బంది కృషి చేస్తున్నట్లు చెప్పారు.వచ్చే ఏడాదిలో ప్రస్తుత విద్యార్థుల సంఖ్యను అధిగమించుటకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అందుకు ఇప్పటినుండే తమ సిబ్బందితోప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు. ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న తమ కళాశాలను అభివృద్ధి పరచుటకు స్థానిక ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు. ఆయనతో పాటు సిబ్బంది ఉన్నారు.

ఆదిత్యుని ఆలయంలో స్తోత్రపారాయణం

విశాలాంధ్ర-అరసవల్లి: ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సనాతన ధర్మ ప్రచార వారోత్సవములలో 7వ రోజు నిత్య కార్యక్రమాలులో భాగంగా మంగళవారం ఉదయం త్రిచ సౌర అరుణ ప్రయుక్త సూర్య నమస్కారములు, వేదపారాయణలు, గోపూజ, ఉపనిషత్ పరాయణలు మరియు శ్రీ వెంకటేశ్వర భక్త మండలి అధ్యక్షురాలు ఎల్. గిరిజా రాణి ఆధ్వర్యంలో శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణము నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు ద్వారపు అనురాధ పాల్గొన్నారని ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ తెలిపారు.

పెద్దసిది ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-పాతపట్నం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పాతపట్నం మండలం పెద్దసీది లోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష- వైద్య శిబిరాన్ని పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి పరిశీలించారు. ఆనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జి సదాశివం, శ్రీధర్, శివ, షణ్ముఖరావు, ఎమ్మార్వో కె రవిచంద్ర, ఎంపీడీవో జయంతి ప్రసాద్, ఈవోపీఆర్డి కృష్ణారావు, పిహెచ్‌సి ఈవో లింగమూర్తి, జేసీసీ ఏనుగుతల సూర్యం, వైస్ ఎంపీపీ గంగు శోభారాణి,సర్పంచ్ గేదెల వెంకటలక్ష్మి,సర్పంచ్ ప్రతినిధులు గేదెల సూర్యం,ఇప్పిలి ధనుంజయ,బోను వెంకట రమణ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్‌ఎంలు, హెల్త్ డిపార్ట్మెంటు, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జీడి బోర్డు ఏర్పాటు చేసి పంటకు గిట్టుబాటు ధర ఎందుకు ప్రకటించడం లేదు...?

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర ప్రభుత్వం జీడి బోర్డు ఏర్పాటుచేసి పంట కు గిట్టుబాటు ధర ఎందుకు ప్రకటించడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కేటీఆర్ కల్యాణమండపంలో 'జీడికి గిట్టుబాటు ధర, జీడిపంట సమగ్రాభివృద్ధికై బోర్డు ఏర్పాటు' అనే అంశంపై సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర సదస్సులో పాల్గొన్నారు. ఈసందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీడి రైతుల పక్షాన ఉంటుందా లేక జీడి రైతులకు వ్యతిరేకంగా ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. జీడికి గిట్టుబాటు ధర ఇవ్వడం ద్వారా రైతాంగం జీడిపంట విస్తారంగా పండించడం ద్వారా జీడి పరిశ్రమ అభివృద్ధి అవుతుందని, తద్వారా వేలాది మంది కార్మికులు ఉపాధి దొరుకుతుందని ఆయన అన్నారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విదేశీయ జీడిపిక్కలు దిగుమతి పై సుంకాలను తగ్గించిదని ఎస్ఈ జెడ్‌లకు మరింత స్వేచ్ఛగా అనుమతులు ఇచ్చిందని, ఈ విధానం వలన దేశీయ రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం జీడిగి గిట్టుబాటు ధర ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. టిడిపి కూడా జీడికి గిట్టుబాటు ధరపై స్పష్టమైన విధానం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రం మాదిరిగా జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. జీడికి గిట్టుబాటు ధర లేకపోవడం వలన రైతాంగం తీవ్రమైన దోపిడీకి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జీడి పిక్కల 80 కేజీలు బస్తాకు 16వేల రూపాయలు గిట్టుబాటు ధర ప్రకటించి ఆర్బికేల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని స్థానికంగా పండిన జీడిపిక్కలు కొనుగోలు చేసిన తర్వాత మాత్రమే విదేశీయ జీడిపిక్కలు దిగుమతికి అనుమతివ్వాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీడి రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. సమస్యలు పరిష్కరించకపోతే పోరాట ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె మోహన్ రావు మాట్లాడుతూ స్థానిక మంత్రి శీదిరి అప్పలరాజు జీడికి గిట్టుబాటు ధరపై ఎందుకు మౌనంగా ఉన్నారని వారు ప్రశ్నించారు. జీడి రైతుల సమస్యలు వారికి పట్టవా అని ప్రశ్నించారు. మంత్రి అప్పలరాజు గారు జీడి రైతుల పక్షాన ఉంటారా లేదా సమాధానం చెప్పాలని వారు కోరారు. జీడి పంట పరిశోధన కేంద్రాలు ప్రాంతాలవారీగా అభివృద్ధి చేసి నాణ్యమైన మొక్కలు రైతులకు అందించాలని వారు డిమాండ్ చేశారు. రైతు వారే సాగు విస్తీర్ణం నమోదుచేసి జీడి పంటకు వాతావరణ బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్, సిపిఎం నాయకులు భవిరి కృష్ణమూర్తి, ఎస్ గణపతి, ఎస్ లక్ష్మీనారాయణ, పి.ప్రసాదరావు, బి.శ్రీరాములు వామపక్ష నాయకులు చాపర వేణుగోపాల్, వి.మాధవరావు, టి.సన్యాసిరావు, రైతు సంఘం నాయకులు కె.గోపీనాథ్, ఎస్ లక్ష్మీనారాయణ, జే.ప్రసాదరావు, హేమారావు చౌదరి, యన్.మోహనరావు, వి.గోపాలకృష్ణ, కే.కేశవ రావు, డి.బానమ్మ, పి.కుసుమ, యస్.కాంతారావులు పాల్గొన్నారు.

అంట్లవరంలో పారిశుధ్య కార్యక్రమం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి పంచాయతీలో కల అంట్లువరం గ్రామంలో మంగళవారం పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ అప్పారావు ఆధ్వర్యంలో కాలువల్లో పూడిక తీయించే కార్యక్రమం, వీధులు పారిశుధ్యం చేసే కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఆ గ్రామంలో పాడైన నీటి కుళాయిలను మరమ్మతులు చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదలకు టీడీపీ పూజలు

విశాలాంధ్ర-జలుమూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నుండి విముక్తి పొంది సుప్రీంకోర్టులో ఈరోజు విలువడే తీర్పు న్యాయం గెలిచి, కడిగిన ముత్యం వలే బాబు విడుదల కావాలి అని ఆకాంక్షిస్తూ మాజీ శాసన సభ్యులు-ఇన్‌చార్జ్ శ్రీ బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో నరసన్నపేట పట్టణంలోని శ్రీ పైడి తల్లి అమ్మవారికి, కనకదుర్గమ్మ అమ్మవారికి 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈపూజ కార్యక్రమంలో నరసన్నపేట పట్టణ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కవిటి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నిర్దోషిగా బయటకు రావాలని కోరుతూ

ఇచ్చాపురం నియోజకవర్గ శాసన సభ్యులు బెందాళం అశోక్ తో పాటు పలువురు దేశం నాయకులు కవిటి చింతామణి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసి వైసీపీ సర్కారుపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యుడు బెందాళం రమేష్, ఆరంగి త్రివిక్రమ రావు,బి సురేష్, భావన నారాయణమూర్తి, జోగయ్య, తమరాల హరినాథ్, శంకర్రావు

మౌలిక వసతుల కల్పనకు కృషి

సర్పంచ్ పూడి లక్ష్మణరావు

విశాలాంధ్ర-కవిటి: గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ పూడి లక్ష్మణరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని కవిటి గ్రామ పంచాయతీ పరిధిలోని కవిటి కొత్తూరు గ్రామంలో జలజీవన్ మిషన్ ఇంటి,ఇంటికి మంచి నీటి కొళాయి పథకం క్రింద మంజూరు కాబడిన 24 లక్షల రూపాయలతో పనులకు సర్పంచ్ పూడి లక్ష్మణరావు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పూడి నీలాచలం,మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్,దుద్ది హేమలత ధర్మారావు,పిన్నింటి జయరాం,గ్రామ పెద్దలు,వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

10 వరకు పెన్షన్ చెల్లించకపోవడం దారుణం

విశాలాంధ్ర-ఆమదాలవలస: గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం పదవ తేదీ వరకు పెన్షన్లు చెల్లించకపోవడం దారుణమని ఆల్ పెన్షనర్స్ మరియు రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆమదాలవలస శాఖ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పెన్షనర్లకు కూడా సకాలంలో పింఛన్ చెల్లించలేని ప్రభుత్వము ఒక ప్రభుత్వమే నా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతినెల ఒకటవ తేదీన పెన్షన్ చెల్లించే విధంగా ప్రభుత్వానికి బుద్ధి ని ప్రసాదించాలని జాతిపిత మహాత్మా గాంధీకి వినతి పత్రం అందించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బొడ్డేపల్లి మోహనరావు, ప్రధాన కార్యదర్శి బొడ్డేపల్లి జనార్ధన్ రావు, కోశాధికారి హెచ్ వి సత్యనారాయణ, కార్యదర్శులు భానుజీరావు, చంద్రశేఖర్, కోటేశ్వరరావు, వాసుదేవరావు, బివి రమణమూర్తి, ప్రహ్లాద రావు తదితరులు ఉన్నారు.

నేడు జగనన్నకు చెబుతాం కార్యక్రమం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : జగనన్నకు చెబుతాం కార్యక్రమం ఈనెల 11న సంతబొమ్మాళి మండలం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు, తహశీల్దార్ కే. చలమయ్య, ఎంపీడీవో సిహెచ్ ప్రేమలీల తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీకేష్ బి లాటకర్ హాజరవుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు సంబంధిత అధికారులకు వినతి పత్రాలు ఇవ్వవచ్చని తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి మండలంలో గల వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరు కావాలని వారు కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-హిరమండలం: రాష్ట్ర ప్రజలందరికి అందుబాటులో వైద్యం అందించా లనే లక్ష్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, మండలజె సి ఎస్ కన్వీనర్ అందవరం వెంకట్ సురేష్ లు అన్నారు. మండలంలోని కిట్టాలపాడు గ్రామంలోని గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమన్ని వారు పరిశీలించారు. ఈసందర్బంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు, ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించి జగనన్న ను ఆశీర్వదించాలని ఎంతటి వైద్యం అయినా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అంతా ఉచితంగా అంద జేస్తున్న సీఎం జగనన్న కు ఋణ పడి ఉంటూ రానున్న ఎన్నికల్లో ఋణం తీర్చు కుందామని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి శైలజ, ఎంపీటీసీ లుకలాపు సావిత్రమ్మ, సర్పంచ్ గొంటి ప్రభావతి, ఉప సర్పంచ్ యూ కృష్ణా రావు, ఎంఎల్ఓసిహెచ్ రాజా. లూకలాపు శ్రీనివాస్, ఎల్ వర ప్రసాద్ రావు, గోళ్ళ నాగేశ్వరావు, నడి మింటి కృష్ణా రావు, బి గోపి,గేదెలసింహచలం, పొట్నూరు సింహ చలం, రెవిన్యూ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రోజుకు 10వేలు మందికి వైద్య పరీక్షలు – డీఎంహెచ్ఓ

కోటబొమ్మాళి: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా శ్రీకాకుళం జిల్లాలో రోజుకు 10వేలు మందికి పైగా వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నామని డీఎంహెచ్ఓ డాక్టర్ బమ్మిడి మీనాక్షి అన్నారు. అమె మంగళవారం మండలంలోగల అక్కయ్యవలస పంచాయతీలో జరుగుతున్న జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని అమె పరిశీలించారు. ఈ సందర్బంగా అమె మాట్లాడుతూ జిల్లాలో జగనన్నఆరోగ్యసురక్ష కార్యక్రమం ద్వారా వైద్యులు రోజుకు 10వేలు మందికి పైగా ఓపీ చూడడం జరుగుతుందని, ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజలనుంచి మంచి ఆదరణ లభిస్తుందని రోజురోజుకు ఓపీ పెరుగుతుందన్నారు. ఓపీలో పరీక్షలు నిర్వహించిన వారికి జబ్బుతీవ్రతను బట్టి వారికి నచ్చిన ఆసుపత్రికి రిఫర్ చేసి ఆరోగ్యశ్రీ ద్వారా వారికి ఉచితంగా మెరుగైన వైద్యం అందించటం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో 15 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి షుగర్, బీపీ పరీక్షలు తప్పన సరిగా చేయాలని వైద్యులను సూచించారు. అనంతరం పలువురు రోగులకు మందులను పంపిణీ చేశారు. అలాగే ఈ ఆరోగ్య శిభిరానికి వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సంపతిరావు రాఘవరావు పరిశీలించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించినందుకు సర్పంచ్ సుంకరి సుకన్య జనార్ధన్‌కు ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు అభినందించారు. కాగా ఆరోగ్య శిభిరానికి వచ్చిన పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైఎస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారామక్రిష్ణ, సచివాలయ జేఎస్‌సీ కన్వీనర్ గద్దవలస నాగభూషనరావులకు సర్పంచ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఆర్. మధు, మండల విద్యాశాఖాధికారి ఎల్.వి. ప్రతాప్, వైకాపా నాయకులు, అంగన్వాడీ సిబ్బంది, వైద్య, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోంపేటలో : జగనన్న ఆరోగ్య సురక్ష రాష్ట్ర ప్రజలకు రక్ష అని

ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు అన్నారు. సోంపేట పట్టణంలో గల ఏపీ మోడల్ స్కూల్ ఆవరణలో మంగళవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పెద్దసంఖ్యలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్న ఈ వైద్యశిబిరంలో రోగులు కూడా అధిక సంఖ్యలో హాజరయ్యారు. వైద్య శిబిరాన్ని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, స్థానిక సర్పంచ్ నగిరి ప్రభావతి కలిసి ప్రారంభించారు. అనంతరం వైద్యులు, ప్రజాప్రతినిధులుతో కలిసి ఎంపీపీ దాసు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మౌళిక సదుపాయాలతో పాటు ప్రజారోగ్యానికి పెద్దపీట వేసిందని అన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు వైద్యరంగానికి కూడా ముఖ్యమంత్రి జగన్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు గతానికి భిన్నంగా మారి ప్రస్తుతం వైద్యులు, సిబ్బందితో కళకళలాడుతూ ప్రతిరోజురోగులతో కిటకిటలాడుతున్నాయని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో కావల్సిన మందులను ప్రభుత్వం సిద్ధం చేసిందని అన్నారు. వచ్చే నెల వరకు ప్రతి సచివాలయం పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసరమైన వైద్యపరీక్షలు, ఖరీదైన మందులను ప్రజల కోసం ఉచితంగా సరఫరాచేస్తూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి వైఎస్ జగన్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలోస్థానిక నేతలు మల్లా వెంకటరమణ, తోట ఢిల్లీ, పొందర సులోచన, లోకనాథం, తహశీల్దార్ సత్యన్నారాయణ, ఎంపీడీఓ వెంకటరమణ, పంచాయతీ ఈఓ వరప్రసాద్, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళిలో : ప్రజలందరికి ఆరోగ్యం అందించటమే

జగనన్న సురక్ష పథకం లక్ష్యం అని మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, సంతబొమ్మాళి మండలం జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి అన్నారు. నరసాపురం పంచాయతీలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని, నరసాపురం సర్పంచ్ దుక్క భూషణ్ రెడ్డి, తోటాడ సర్పంచ్ సునీత రామరాజు ఆధ్వర్యంలో, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, జడ్పీటీసీ పాల వసంతరెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి పథకాలు ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరులో : మండలం కంబాల రాయుడు పేట లో

మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిధి పాలిన శ్రీనివాస రావు సర్పంచ్ వంక చిరంజీవి ఎంపీటీసీ కారి వెంకట రావు వైఎస్సార్సీపీ క్లస్టర్ ఇంచార్జీ మద్దిల హరి నారాయణ తహసిల్దర్ బి అప్పలస్వామి ఈఓపిఆర్డి తిరుమలరావు గోవింద పురం పిఎస్సి వయసులో ఈ సుధీర్ కే ప్రత్యూష గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి వైద్యులు వెంకటేష్ జగదీష్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పలాసలో : పలాస మండలం పెదంచల గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో 320 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పలాస ఎంపీడీవో ఎంపీ రమేష్ నాయుడు డిప్యూటీ ఎమ్మార్వో వి లక్ష్మీనారాయణ సర్పంచ్ వరిశ రామారావు వైస్ ఎంపీపీ తలగాన శ్రీరాములు గైనకాలజిస్ట్ యస్ స్వరాజ్యలక్ష్మి జనరల్ మెడిసిన్ శృతి కీర్తి డాక్టర్ దేవి సెక్రటరీ రవి బోనేల గోపాల్ సత్యవతి తేజస్వినీ కామేశ్వరరావు చిన్నారావ్ రామారావు ఆర్ వెంకటరమణ పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కావాలని కొత్తమ్మతల్లికి పూజలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జైలు నుంచి త్వరగా విడుదల కావాలని మంగళవారం మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ అధ్వర్యంలో కోటబొమ్మాళి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక శ్రీ కొత్తమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితుడు సుసరాపు గణపతిశర్మ చంద్రబాబు నాయుడు పేరుమీద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా వైకాపా ప్రభుత్వంపై పలు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, టీడీపీ నాయకులు సంబాళ్ళ శ్రీనివాస్, గొండు లక్ష్మణరావు, దేవాది సింహాద్రి, వాన లక్ష్మి, బాడాన రవణమ్మ, రెడ్డి అప్పన్న, హనుమంతు అప్పలరాజు, టెక్కలి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు కోట సంతోష్, టీడీపీ నాయకులు కోరాగ గోవిందరావు, లాడి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

అన్నిశాఖలు కలిసి ఉత్సవాలు విజయవంతం చేయండి

టెక్కలి సబ్‌కలెక్టర్ నూరల్‌కుమార్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ఈనెల 17, 18, 19వ తేదీల్లో నిర్వహించనున్న స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలను అన్నిశాఖలు సంయుక్తంగా పనిచేసి విజయవంతం చేయాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరల్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది అందుబాటులో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, అగ్నిమాపక శకటాలను ఆలయానికి అందుబాటులో ఉంచుకోవాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బారికేట్లు ఏర్పాటు చేయాలని, పంచాయతీ యాజమాన్యం, సిబ్బంది మూడు రోజులు పాటు పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వాహనాలు నిలిపేందుకు పలు చోట్ల పార్కింగ్ స్థలాలను చూసుకోవాలని, వీఐపీలకు ప్రత్యేక మార్గం కల్పించాలని ఆయన సూచించారు. భక్తులకు అందుబాటులో తాగునీటిని ఉంచాలని తదితర అంశాలను సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో ఐ.వి. రమణ, ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి, కొత్తమ్మతల్లి చైర్మన్ మాదవి, సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, ఎంపీటీసీ బోయిన నాగేశ్వరరావు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుదారులకు అసౌకర్యం లేకుండా పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పౌరసరఫరా రేషన్ కార్డుదారులకు అసౌకర్యం కలగకుండా డీలర్లు సరుకులు పంపిణీ చేయాలని పలాస పౌరసరఫరాల అధికారి రవి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పౌరసరఫరా కమిషనర్ నిర్వహించిన టెలికాన్ఫరెన్సులో అక్టోబరు నెలల్లో ప్రజాపంపిణీ పథకం సరుకుల పంపిణీలో సాంకేతిక సమస్యలు వచ్చినందున ఆన్‌లైన్‌లో సరుకులు పంపిణీ చేసేందుకు డీలర్లకు కొన్ని సూచనలు చేశారని తెలిపారు. ఇప్పటికీ సరుకులు విడిపించని కార్డుదారుల వివరాలు విడుదల చేయాలని అన్నారు. రేషన్ డీలర్లు లాగిన్‌లో డికెఆర్ ఇపాస్ డివైజ్‌లో డౌన్‌లోడ్ చేసుకొని ఎండియు ఆపరేటర్లు పంపిణీ చేయాలని అన్నారు. ఆన్‌లైన్ పంపిణీ కాబట్టి సిమ్‌కార్డును ఇపాస్ డివైజ్ నుంచి తీసివేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో పంపిణీ జరుగుతుందని, ప్రతీ రోజు విఆర్‌వో సంతకం తప్పనిసరిగా చేయాలన్నారు. కార్డుదారులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఆన్‌లైన్ పంపిణీ విషయమై విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ ఏర్పాటు తాత్కాలికమేనని, సాంకేతిక సమస్య పరిష్కరమైన తరువాత ఆన్‌లైన్ విధానం ద్వారా సరుకులను పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రతి ఎండియు ఆపరేటర్, విఆర్‌వో, సిఐ, ఎఎస్‌వోలు ఈ తాత్కాలిక ఏర్పాట్లుపై పూర్తి అవగాహన కలిగి ఉండి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా అక్టోబరు నెలలో సరుకులు పంపిణీ విజయవంతం చేయాలని కోరారు.

టీడీపీ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-మందస : టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అరెస్టుపై పలాస నియోజక వర్గం వ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. వైసీపీ సర్కారు ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని టీడీపీ నేతలు పేర్కొన్నారు. చంద్రబాబు క్షేమంగా ఉండాలని కోరుకుంటూ టీడీపీ నేతలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా ఆధ్వర్యంలో మందస వాసుదేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిచారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు దుర్యోదన, లింగరాజు, తాతారావు, ముడిమించి నవీన్, డొంకురి తిరుపతి, ఝాన్సీ, రాజశేఖర్, శంకర్‌లు పాల్గొన్నారు.

పలాసలో : టీడీపీ అధినేత చంద్రబాబు విడుదల కోసం మంగళవారం పలాస టీడీపీ శ్రేణులు పలాస కాశీబుగ్గల్లో గల పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబునాయుడు ప్రజా ఆమోదంతో విడుదలవుతారని ఆయన క్షేమంగా బయటకు రావాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు లొడగల కామేష్, వజ్జ బాబూరావు, గాలి క్రిష్ణారావు, మల్లా శ్రీనివాస రావు, విఠల్, బడ్డ నాగరాజు, గురిటి సూర్యనారాయణలు పాల్గొన్నారు.

కాశీబుగ్గలో : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నిరపరాదిగా విడుదల కావాలని కోరుతూ రాష్ట్ర బి.సి సెల్ అధ్యక్షులు లొడగల కామేష్‌యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం పద్మనాభపురం అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కక్షపూరితంగా చంద్రబాబునాయుడపై తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. భవిష్యత్‌లో చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నిక కావడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సవర రాంబాబు, కొండె నర్సింహం, యుగంధర్ యాదవ్, ఎస్.నోములరావు, గొళ్ల చంద్రరావు, కొత్త సత్యం, పులారి పాపారావు, ఎన్.శ్రీనివాస రావులు పాల్గొన్నారు.

గ్లోబల్ వార్మింగ్ సమతుల్యం కోసం మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-పలాస : గ్లోబల్ వార్మింగ్ వలన రుతువులు క్రమం తప్పి కాలుష్యం పెరిగి వాతావరణం వేడెక్కితుందని, దీనికోసం పర్యవరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని డాక్టర్ యు.స్వరాజ్యలక్ష్మీ అన్నారు. మంగళవారం మండలం పెదంచల గ్రామంలో గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో పలాస ఎంపిడివో రమేష్ నాయుడుతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలే మనిషికి జీవనాధారమని, మనిషి పుట్టక నుంచి మృతి చెందే వరకు మొక్కల పాత్ర చాలా ఉంటుందని అన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పలాస డెప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనారాయణ, సర్పంచ్ రామారావు, వైస్‌ఎంపిపి తెలగాన శ్రీరాములు, గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల రావు, ఇవోపిఆర్‌డి మెట్ట వైకుంఠరావు, ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, కార్యదర్శి రవి, సత్యవతి, సూర్యప్రసాద్, తేజేశ్వరి, శిరీషా, వెంకటరావు, సచివాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాభావంతో మెలగాలి

- లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో

- గురజాడ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: స్థానిక గురజాడ విద్యాసంస్థలు నిర్వహణలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో ఘనంగాఅంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షులు పొన్నాడ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ దశ నుంచే సేవాభావంతో మెలగాలని, ఉన్నతంగా ఎదగాలని, సాటి వారికి సేవచెయ్యడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని అన్నారు. అనంతరం కళాశాల అధ్యాపకులు వంగ మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మక తో విద్యతోనే నేటి ఆధునిక యుగంలో ఉన్నత స్థాయి కి వెళ్లగలరని అన్నారు.అనంతరం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ట్ ఆఫ్ లీవింగ్ టీచర్ నంబళ్ల కల్పన కి, ప్రముఖ వైద్యులు బెండి సాయిరామ్‌లకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల మోహన్, జోనల్ చైర్ పర్సన్ డాక్టర్ బాడాన దేవభూషణ రావు, సెక్రెటరీ రామ్ గోపాల్, ట్రెజరర్ శిల్లా మణి, లయన్స్ బ్లడ్ బ్యాంక్ సునీల్, సభ్యులు జర్నలిస్ట్ కామేష్, ఈశ్వరరావు, వైశ్యరాజు రాజు, గురజాడ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి అక్రమ కేసులకు భయపడేదిలేదు

- ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం
- దేశం నేతలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ఓటమి భయంతోనే సీఎం జగన్ వ్యవస్థలను అడ్డుపెట్టుకొని చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారని మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, మాజీ రాష్ట్ర జలవనరల సంఘ అధ్యక్షుడు కర్రి అప్పారావు, వెలమల కామేశ్వరరావు, శిమ్మ నారాయణరావు, గొండు లక్ష్మణరావులు అన్నారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్లుతో మాట్లాడారు. స్కిల్ డవలప్‌మెంటు, ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఫైబర్‌గిడ్డు అంటు ఒకదానితరువాత మరొకటి కేసులు పెడుతున్నారని టీడీపీ హయాంలో రూ. 6లక్షల అవనీతి జరిగిదంటూ సీఎం జగన్ సహా వైసీపీ నేతలంతా నోనునెత్తికొట్టుకుంటున్నారని కానీ అధికారంలోకి వచ్చాక నాలుగేళ్ళు అయిన రూ.60లు అవినీతినైన నిరుపించలేకపోయా రన్నారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో యువతకు నైపుణ్య అభివృద్ది శిక్షణ ఇచ్చేందుకు స్కిల్‌డవలప్‌మెంటును ఏర్పాటు చేశారని, కానీ జగన్ రాజకీయ కక్షతోనే దానిని నిర్వీర్యంచేసి యువతకు ఉపాది లేకుండా చేసారన్నారు. ఈ కేసు రిమాండ్ రిపోర్టు పేజీనెంబర్ 16లో ఒక పేరాలో రూ.145.37 కోట్లు అని, మరో పేరాలో రూ. 279 కోట్లు యని, పేజీనెంబర్ 21లో అసలు అసొమ్మునంతా ఎటుపోయిందో, ఎవరి ఖాతాల్లోకి వెళ్ళేందో తెలియదని సిఐడి చెప్పిందన్నారు. డబ్బు ఎంతో తెలియకుండా, ఎవ్వరి ఖాతాల్లోకి వెళ్ళిందో తెలియకుండా చంద్రబాబు తప్పుడు చేసాడని ఎలా అంటారని వారు ప్రశ్నించారు. ఫైబర్‌పై ఖర్చు రూ. 280 కోట్లు, ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం రూ. 900కోట్లు ఇది నిజం, అందులో అవినీతి అనేది అబద్దమని వారు స్పష్టం చేశారు. అయితే మొత్తం మీద ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దేవాది సింహాద్రమ్మ, హనుమంతు అప్పలరాజు, వాన లక్ష్మి, నాళ్ళ ఆదినారాయణ, చల్ల శ్రీనివాసరావు, పల్లి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

జలంత్రపోలమ్మకు వెండి కలువ విరాళం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణంలో గల శ్రీ జలంత్రపోలమ్మ అమ్మ వారికి భక్తుడు పైడిశెట్టి సూర్యనారాయణ 500 గ్రాముల వెండి కలువ పువ్వును మంగళవారం సమర్పించారు. సుమారు 48వేల రూపాయల విలువైన ఈ వెండి పుష్పాన్ని ఆలయానికి అందించడంపట్ల ఆలయ కమిటీ అధ్యక్షుడు మంగి బాబ్జీ కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబునాయుడు త్వరగా విడుదల రావాలని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -మెళియాపుట్టి: అక్రమకేసులో అరెస్టు చేయబడిన తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జైల్లో నుండి త్వరగా విడుదలై బయటికి రావాలని ఆ పార్టీకి చెందిన నాయకులు ప్రత్యేక పూజలు జరిపించారు. మెళియాపుట్టి మండలపార్టీ అధ్యక్షుడు భాస్కర గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో గల శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు, ముస్లిం వీధిలోనున్న ఖతీజ మసీదు నందు ముస్లిం మత పెద్దలతో నమాజులను మంగళవారం నాడు జరిపించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భాస్కర్ గౌడ, దేశం పార్టీ నాయకులు బస్వ భాస్కరరెడ్డి, శశి, ఇప్పిలి కృష్ణారావు, రమణ, కదంబాల పైడిరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఉర్లాన వసంత్, తెలుగు యువత అధ్యక్షులు బస్వ పరమేశ్వరరెడ్డి, జిల్లా ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిలార్, మాలతి శ్రీధర్ రవ్వల గణపతిరావు, సిరిపురం వెంకట్రావు, కామాక్షి పండా, చక్రి, లవుడు, జోగారావురెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

ఆదిత్యునికి పూజలు నిర్వహించిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-అరసవల్లి : జాతీయ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వైసీపీ పెట్టిన అక్రమ అన్యాయపు కేసుల నుండి నిర్దోషిగా రాష్ట్ర ప్రజలు భవిష్యత్ భరోసా కోసం బయటకు రావాలని, దేశం లోనే ప్రసిద్ధ దేవాలయం శ్రీకాకుళం అరసవల్లిలోగల ప్రత్యక్ష దైవం శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవాలయంలో వారి గోత్ర నామాలతో శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో తెలుగుదేశం శ్రేణులు పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్, పార్లమెంట్ పార్టీ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గుత్తు చిన్నారావు, మాజీ కౌన్సిలర్ కేశవ రాంబాబు, రోణంకి త్రిలోచన, నియోజకవర్గం తెలుగుయువత ప్రధాన కార్యదర్శి రోణకి కళ్యాణ్, నగర టీసీ సెల్ అధ్యక్షులు ఉంగటి వెంకటరమణ, డివిజన్ ఇన్‌చార్జిలు కవ్వాడి సుశీల, కొమర కమల, గండేపల్లి దుర్గాభవాని, సీపాన రమా, నడగాన విజయ, తాళ్లూరి నవీన్, పార్లమెంట్ నియోజకవర్గం టీసీ సెల్ మీడియా కన్వీనర్ బుక్కా యుగంధర్ , టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మెండ గిరీష్, లొట్టి సూరిబాబు, కటారి కమల, తదితరులు పాల్గొన్నారు.

కేసుల కోసం బహిరంగ చర్చకు సిద్ధమా..!

- అవినీతి నిరూపించుకునే శక్తి బాబుకు లేదా
- దర్యాప్తు సంస్థలపై బురద సరికాదు
- వైసీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి

విశాలాంధ్ర-ఆమదాలవలస : రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు నిశితంగా పరిశీలిస్తే తెలుగుదేశం పార్టీ నిస్సిగ్గుగా దర్యాప్తు సంస్థలను విమర్శించడం తగదన్నారు. బాబుపై అక్రమ కేసులు బనాయించి నట్లు దుష్ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు కేసుల కోసం బహిరంగ చర్చకు సిద్ధమా అని రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగు ప్రశ్నించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ1990 నుంచి ఇప్పటివరకు ఎంతోమంది కోర్టులను ఆశ్ర యించి చంద్రబాబు పై ఫిర్యాదు చేసిన స్టే లు తెచ్చుకున్న మాట వాస్తవం కాదా అన్నారు. అవినీతిని నిరూపించుకునే శక్తి బాబుకు లేదా అని విమర్శించారు. వ్యవస్థలన్నీ మా జేబు సంస్థలు అన్న టిడిపి వారికి ఇప్పుడు అరెస్టు అయితే అక్రమం అనటం ఎంతవరకు సమంజసమన్నారు. న్యాయస్థానాలు భ్రష్టు పుట్టాయని వ్యాఖ్యానిస్తున్న తెలుగుదేశం వారు ఇప్పుడు ఎందుకు ఆందోళన చెందు తున్నారు.తెలుగుదేశం వారి మాటలను ప్రజలు పరిశీలిస్తున్నారని అన్నారు. పేద వానికి పథకాలు అందిస్తే వాటిని కోర్టు స్టేలు ద్వారా నిలుపు చేసి నోటి ముందు కూడను తప్పించింది టిడిపి వారు కాదా అని నిల దీశారు.రింగు లేదు బొంగు లేదు అనే రవికుమార్ అమరావతి అలైన్మెంట్ను అన్ని సార్లు ఎందుకు మార్చారని ప్రశ్నించారు.నీవు నిర్మించిన సి ఆర్ డి ఏ ఇంజనీరింగ్ రూట్ మ్యాప్ ఏమైందని నిలదీశారు.అమరావతి ధాన్యాగార భూములను బలవంతంగా లాక్కొని టిడిపి స్వలాభం కోసం వారి అనుయాయుల

మెప్పుకోసం పంచి పెట్టిన మాట వాస్తవం కాదా అన్నారు. సుమారు 105 కోట్లు ఖర్చు చేసి రాజధానిగా హైదరా బాదులో పది సంవత్సరాలు ఉండవలసి నప్పటికీ ఓటుకు నోటు కేసులో దొరికిపోయి వెంటనే అమరావతికి వచ్చేసిన నీవా సత్యీ లుదువి అని విమర్శించారు.అప్పుడు నిన్ను కేసీఆర్ తరిమి కొట్టిన మాట వాస్తవం కాదా అన్నారు.దెయ్యాలు వేదాలు వల్లించిన రీతి లో రవికుమార్ మాటలు ఉన్నాయని ఆర్థిక నేరవస్తులకు రాజకీయ పార్టీలు సమర్థి స్తాయని అన్నారు. ఆర్థిక నేరం ఏ ఒక్కరు చేసిన ఊసలు లెక్కించాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ అన్ని అంశాలు పైన జగ న్మోహన్ రెడ్డి అన్ని కేసుల్లో సిబిఐ క్లీన్ చిట్ ఇచ్చిన తర్వాతే బెయిల్ వచ్చిందని గుర్తు చేశారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని వివరించారు. ఇప్పుడు న్యాయవ్యవస్థ భ్రష్టు పట్టిందని నిస్టూరించే టిడిపి వారు గతాన్ని ఎందుకు స్మరించుకోరు అని తెలిపారు.న్యాయ పరిధిలో ఉన్న అంశాలను బహిరంగంగా మాట్లాడరాదు అన్న విషయం కూడా టిడిపి వారికి తెలియదా అన్నారు.చంద్రబాబు స్కామ్ లో అరెస్టు చేసిన తరువాత సహజంగా నిరసనలు తెలియ జేయలే గాని వ్యక్తులను వ్యవస్థలను విమర్శించరాదని తెలిపారు. ఆర్థిక నేరస్తులను రాజకీయ పార్టీలు సమర్థిస్తారా అని నిలదీశారు. అమరావతిలో నిర్మాణాలు చేపట్టింది చంద్రబాబు అని అందుకే ఆయన మచ్చలేని చంద్రుడని కొనియాడే కూన రవికుమార్ వీటిలో అక్రమాలు జరగలేదని ఎలా అంటున్నారో తెలియజేయాలన్నారు. ప్రజా వేదిక నిర్ణయించి కేసులపై బహిరంగ చర్చకు రవికుమార్ సిద్ధమా అని ప్రశ్నించారు. అంత దమ్ము ధైర్యం తెలుగుదేశం పార్టీలో ఏ ఒక్కరికి లేదని ఇటీవల వారు చేస్తున్న నిరసనలలో ఎడ ముఖం పెడ ముఖం గా ఉన్న వారిని చూస్తే ఇట్టే అర్థమవు తుందన్నారు. రవికుమార్ భ్రమల్లో ఉన్నారని వాటి నుండి ఒక్కసారి బయటికి వస్తే చంద్రబాబు అక్రమాలు ఓ కొల్లలుగా కనిపిస్తాయని అన్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీతో పాటు చంద్రబాబు అంపశయ్యపై ఉన్నారని వారిని వైసీపీ ఎందుకు అరెస్టు చేస్తుందని చిరంజీవి నాగు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ ప్రజల్లో దేశం పార్టీ పూర్తిగా కనుమరు గైందన్నారు.

గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు

- రోడ్డు ప్రమాదాలు నివారణకు చర్యలు చేపడుతున్నాం

- విశాఖపట్నం రేంజ్ డీఐజి ఎస్. హరికృష్ణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం : వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం శ్రీకాకుళం జిల్లాలోని విశాఖపట్నం రేంజ్ ఎస్.హరికృష్ణ జె.ఆర్.పురం, జలుమూరు పోలీస్ స్టేషన్‌లతోపాటు శ్రీకాకుళం రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసులను ఈ క్రమంలో ముందుగా జేఆర్ పురం పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ సిబ్బంది డిఐజి కు గౌరవ వందనాన్ని సమర్పించారు. అనంతరం రికార్డుల నిర్వహణపై ఆరా తీశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు ఎక్కడ లేదుని, పొరుగు రాష్ట్రమైన ఒడిస్సా రాష్ట్రం నుంచి అక్రమంగా గంజాయి రవాణా జరుగుతుందని, అక్రమ రవాణాకు ప్రత్యేక బృందాలతో నిఘా ఉంచి అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నమని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రణాళిక ప్రకారం కార్యచరణ రూపొందించి ప్రమాదాల నివారణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.వార్షిక తనిఖీ లో డిఐజి పోలీసు అధికారులకు కేసులు దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసి త్వరితగతిన పరిష్కరించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,సిబ్బంది గ్రామస్థాయిలో ప్రతిరోజు సందర్శించి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా సిబ్బంది ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పని చేసి, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులు, మహిళలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. డిఐజి పాటు జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక, అదనపు ఎస్పీలు టిపి విఠలేశ్వర్, జె.తిప్పే స్వామి, డిఎస్పీలు శృతి, బాలచంద్ర రెడ్డి, సంబంధింత సిఐలు, ఎస్ఐలు ఉన్నారు.

మెరుగైన సౌకర్యాలతో నాణ్యమైన బోధన

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఛాన్సలర్

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో మెరుగైన సౌకర్యాలతో నాణ్యమైన బోధన అందిస్తున్నట్లు ఆర్జీయూకేటీ చాన్సులర్ ప్రొఫెసర్ కే సి రెడ్డి అన్నారు ఎచ్చెర్ల లోని ట్రిపుల్ ఐటి శ్రీకాకుళం క్యాంపస్‌ను ఆయన మంగళవారం సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి మెనూ తీరుతన్నులను అడిగి తెలుసుకున్నారు నిర్దేశించిన మెనూ ప్రకారం చక్కనైన భోజనం అందించాలని వసతి గృహ నిర్వాహకులను ఆదేశించారు విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో చక్కగా చదువుకోవాలన్నారు విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకుని లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలన్నారు ఉన్నత శిఖరాల అధిరోహించారా ఎప్పటినుంచే దృష్టి సారించాలన్నారు అలాగే భవన నిర్మాణాలపై అధికారులతో సమీక్షించారు అక్కడ మీకు లేబరేటరీ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వర్ రావు సుధాకర్ బాబు ఏవో ముని రామకృష్ణ అకాడమిక్ డీన్ కొర్ల మోహన కృష్ణ చౌదరి ఫైనాన్స్ ఆఫీసర్ ఎస్ అసిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

100 రోజులు పూర్తిచేసుకున్న అన్నా క్యాంటీన్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : పేదవాడి ఆకలితీర్చాలన్న లక్ష్యంతో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, టిడిపి ఎన్ఆర్ఐవింగ్ వారి ఆర్థిక సహాయంతో స్థానిక టీడీపీ కార్యాలయం అవరణలో, టెక్కలిలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లు మంగళవారంతో 100రోజులు పూర్తిచేసుకుందని అన్నా క్యాంటీన్ నిర్వహాకులు లాడి శ్రీనివాస్, ధర్మాన నాగరాజులు అన్నారు. 100 రోజులుగా అన్నాక్యాంటీన్లు ద్వారా రోజుకు 1000 మంది పేదప్రజలకు రూ. 5లకే రుచికరమైన భోజనం అందిస్తున్నామని ఇది చాల సంతోషకరమని వారు తెలిపారు. ఈ క్యాంటీనులకు టెక్కలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు, దాతలు, ఆర్థికంగా సహాయం అందించిన ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ రుణపడిఉంటుందని వారు తెలిపారు. ఇక నుంచి ప్రతీరోజు పేదలకు రూ. 5లకే రుచికర్మైన భోజనం అందించటం జరుగుతుందన్నారు. ముఖ్యంగా అన్న క్యాంటీను ప్రతి రోజు సహాయసహకారాలు అందించిన మంగి రమణ, అచ్చెయ్యరెడ్డి, పాగోటి ముత్యరాజు, మట్ట మోహన్‌రావులను టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

చంద్రబాబు విడుదలకు మాబగాంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

విశాలాంధ్ర-పోలాకి : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నుండి విముక్తి పొందుటకు త్వరగా విడుదల కావాలని ఆకాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం మాబగాంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామదేవతలకి ఊరేగింపుగా వెళ్లి ముర్రాటలు మాబుగాం పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఖండిస్తూ పూజలు చేశారు. సుప్రీం కోర్ట్ లో వెలువడే తీర్పు న్యాయం గెలిచి బాబు అక్రమ అరెస్ట్ నుండి విముక్తి పోంది కడిగిన ముత్యం వలె బయటకు వస్తారని చెప్పారు. ప్రజా స్వామ్యంలో ప్రజల పక్షాన పోరాటం చేసే శక్తిని ఆయనకి కలుగజేయాలని కోరారు.మాజీ శాసనసభ్యులు -ఇంచార్జ్ బగ్గు రమణమూర్తి- సుగుణమ్మ దంపతుల ఆధ్వర్యంలో మాబుగాం గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ చిన్నమ్మ తల్లి, తూర్పుఅమ్మ తల్లి దేవతలకు సన్నాయి మేళాలతో పెద్ద ఎత్తున ఊరేగింపుగా వెళ్లి మురాటలు సమర్పించారు. మండలంలో అనేక పంచాయతీ లలో పూజలు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్యక్రమంలో మాబగాం గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే అక్రమ కేసులు

- అక్రమ కేసులకు భయపడేది లేదు...

- ఎమ్మెల్యే బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి: ఓటమి భయంతోనే సీఎం జగన్ వ్యవస్థల్ని అడ్డుపెట్టుకుని తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసుల బనాయించి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు బెందాళం అశోక్ మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని ఎమ్మెల్యే అశోక్ క్యాంపు కార్యాలయం రామయ్యపుట్టుగ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ జగన్ రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదని ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటాం అని అన్నారు.స్కిల్ డెవలప్ మెంట్,ఇన్నర్ రింగ్ రోడ్, ఫైబర్ గ్రిడ్ అంటూ ఒక దాని తర్వాత మరుకేసులు పెడుతున్నారని అన్నారు.టీడీపీ హయాంలో 6 లక్షల కోట్ల అవినీతి జరిగిందంటూ సీఎం జగన్ సహా వైసీపీ నేతలంతా నోరు నెత్తూ బాదుకున్నారు,కానీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా 60 రూపాయిలు అవినీతిని కూడా నిరూపించలేకపోయారుని అన్నారు.టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్ మెంట్ ఏర్పాటు చేశారు కానీ జగన్ రాజకీయకక్షతోనే దాన్ని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా చేశారని అన్నారు. ఈ కేసు రిమాండ్ రిపోర్ట్ పేజీ నెం-16లో ఒక పేరాలో 145.37 కోట్ల రూపాయలని, మరో పేరాలో రూ.279 కోట్లు అని, పేజీ నెం-21 లో అసలు ఈ సొమ్మంతాఎటుపోయిందో,ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తెలియదని సీఐడీ చెప్పిందని డబ్బు ఎంతో తెలియకుండా,ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తెలకుండా,చంద్రబాబు తప్పుచేశాడని ఎలా అంటారని ప్రశ్నించారు.సైబర్ పై ఖర్చు 280 కోట్లు రూపాయలు ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం 900 కోట్లు రూపాయలు నిజం అని అవినీతి అబద్ధమని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రజలకు నెలకు 149 రూపాయలకే ఇంటికి ఇంటర్నెట్,ఫోన్,టీవీ ఛానళ్ల సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు.ఫైబర్ నెట్ అండర్ గ్రౌండ్ కేబుల్స్ కోసం 5 వేల కోట్లు రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారని అండర్ గ్రౌండ్ కేబుల్స్ కు అంత ఖర్చు వద్దని కరెంట్ పోల్స్ ను వినియోగించుకుని ఫైబర్ గ్రిడ్ ఏర్పాటు చేయటం జరిగిందని 5 వేల కోట్ల రూపాయలు ఖర్చును 330 కోట్ల రూపాయలకు చంద్రబాబు తగ్గించారని అన్నారు.చివరకు 328 కోట్ల రూపాయలకే టెండర్ ఖరారు చేశారని అన్నారు.ఇందులో ఎలాంటి అవినీతి జరగకున్నా కేవలం రాజకీయ కక్షదురాలోచనతోనే అక్రమ కేసులు మోపుతున్నారని మండిపడ్డారు. వ్యవస్థల్ని మ్యానేజ్ చేసి చంద్రబాబు నాయుడికి బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలా అయితే దళితుడిని చంపి డోర్ డెలివరి చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు బెయిల్ ఇప్పించి బయటకు ఎలా తెచ్చారని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో నేరస్తులు బయట తిరుగుతున్నారని నిరపరాధులు చెరసాలలో ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరాచక పాలనకు కాలం చెల్లిందని అన్నారు.జగన్ రెడ్డి కూడా చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒక్క కేసు కూడా నిరూపించలేరని చంద్రబాబుపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని న్యాయం ఎటువైపు ఉందో ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యుడు బెందాళం రమేష్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ నిధి స్టాంపు రుసుం పెంపు అన్యాయం : ఏపీ బీసీ న్యాయవాదులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: వివిధ రకాల కోర్టుల్లో కేసులకు సంబంధించి న్యాయవాదులు నిరంతరం దాఖలు చేస్తున్న అన్ని రకాల పిటీషన్లపై ఇరవై రూపాయల విలువైన సంక్షేమ నిధి స్టాంపు అతికించాలనే నిబంధనను తక్షణం ఉపసంహరించాలని శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, డాక్టర్ ఎన్ని సూర్యారావు, ఆంధ్ర ప్రదేశ్ బీసీ న్యాయవాదుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆగూరు ఉమా మహేశ్వర రావు, చౌదరి లక్ష్మణ రావు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఛైర్మన్ మరియు సభ్యులను డిమాండ్ చేశారు. మంగళవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే న్యాయవాదులు వృత్తి పరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని ఈ కొత్త నిబంధన న్యాయవాదులకు పెనుభారంగా మారిందన్నారు. న్యాయవాదుల్లో ఎక్కువ మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారని స్టాంపు రుసుం పెంపు పై పునరాలోచన చేయాలన్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న సంక్షేమ నిధి మొత్తాన్ని 4 లక్షల రూపాయల నుంచి 25 లక్షల రూపాయల వరకు పెంచాలని డిమాండ్ చేశారు.

పేదల పాలిట రక్ష... ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-పొందూరు : రాష్ట్రంలో నిరుపేదల పాలిట ఆరోగ్య రక్షను సురక్షతంగా నిలపాలనే లక్ష్యంగా ప్రజలముందుకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్న ఘనత జగన్మోహనరెడ్డికే దక్కిందని రాష్ట్ర వైస్సార్ సీపీ వాణిజ్యవిభాగ్ సంయుక్త కార్యదర్శి బందారు జై ప్రతాప్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక నంబర్ వన్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని పైవిధంగా అన్నారు.ముందుగా సర్పంచ్ రేగిడి లక్ష్మి వైద్య శిబిరాన్ని ప్రారంభించగా 415 రోగులకు పరీక్షించి అవసరమైన మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ మురళి, ఏవో పి ఆర్ డి సింహాచలం, డాక్టర్ జి. రమేష్ నాయుడు, శివశంకర్, వైసీపీ టౌన్ ప్రెసిడెంట్ గారు నాగరాజు, ఉప సర్పంచ్ అనకాపల్లి గోవిందరావు, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

పద పద పోదాం... పల్లెకు పోదాం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండలంలోని రొట్టవలస గ్రామంలో మంగళవారం సర్పంచ్ మూడట్ల భద్రమ్మ, సర్పంచ్ ప్రతినిధి మూడేళ్ల రమణ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సురవరపు మాట్లాడుతూ..... జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పల్లె పల్లెకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని, ఇందులో భాగంగానే అన్ని రకాల వైద్య సదుపాయాలతో ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధరణ ఓపిలు, వివద టెస్టులు, కంటి ఓపిలు చూడడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు నాణ్యమైన ఆహార పదార్థాలతో స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎస్. తిరుపతిరావు, వి. కృష్ణ సరుబుజ్జిలి పి హెచ్ సి డాక్టర్ సంతోష్, స్పెషలిస్ట్ డాక్టర్స్, హెల్త్ సూపర్వైజర్స్, ఎం.ఎల్.హెచ్.పి, ఆశ కార్యకర్తలు, వైసిపి నాయకులు ఎస్. ఉపేంద్ర, గౌరీ నాయుడు, వైసిపి కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా పూజలు

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి మండలం రావివలస లో కొలువైన శ్రీశ్రీశ్రీ ఎండల మల్లికార్జున స్వామి సన్నిధిలో ఎల్ ఎల్ నాయుడు లక్ష్మి ఆధ్వర్యంలో జాతీయ తెదేపా అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర తెదేపా అధ్యక్షులు, టెక్కలి నియోజకవర్గ శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశానుసారం మంగళవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు వేగంగా కడిగిన ముత్యంల బయటకి రావాలని సైకో పాలన అంతమొందాలని పూజలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్కలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బగాది శేషగిరి రావు, ఎల్ ఎల్ నాయుడు లక్ష్మి, హనుమంతు రామకృష్ణ,మట్ట పురుషోత్తం, మామిడి రాము, కోళ్ల లవకుమార్, బడే జగదీష్, ఇప్పిలి జగదీష్, దాసరి వాసు, కొంకి భుజంగా రావు, తాతారావు,మెండ దమయంతి, రెయ్యి ప్రీతీష్ చంద్ర, బెహర కాళీ కృష్ణవేణి, దల్లి ప్రసాద్ రెడ్డి, ధవల రామచంద్ర రావు, పొన్నాడ రాజారావు, పంగ వసంత్ కుమార్, మెట్ట చంద్ర రావు, పోలాకి షణ్ముఖ్ రావు, కోళ్ల వసంత్, పరపటి చిన్నాయారెడ్డి, అన్నెపు వాసు, కెల్లి శ్రీరాములు, చల్ల అప్పన్న, కోరాడ రాంప్రసాద్, బొడ్డేపల్లి లచ్చు, మల్లిపెద్ది మధు, ప్రఫుల్ల పరిడ, యాళ్ల మల్లేష్, సోదుముడి శివకిరణ్, దివ్వల భీమశంకర్, సంపతిరావు భాస్కరరావు, ఎండ భీమారావు, కొఠారి పండా, బంగారు ఆదినారాయణ, గండేటి భీమారావు, తెలగవలస అప్పన్న, చల్ల ఢిల్లేశ్వరరావు, కరుకోల లక్ష్మణ్,రామకృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కారం చేయలేని సమావేశాలు ఎందుకు

మండల సమావేశంలో సభ్యులు నిస్సహాయత

విశాలాంధ్ర-మెళియాపుట్టి: గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజాసమస్యల పరిష్కారానికై ఎన్నిమార్లు విన్నవించుకున్నప్పటికీ వాటి పరిష్కారం లో అటు అధికారులు గానీ, బాధ్యత గల స్థానాల్లో ఉన్నవారు గానీ దృష్టి సారించకపోవడం వల్ల గ్రామాలలోని ఆయా సమస్యలు అలాగే కొనసాగు తున్నాయని పలువురు సభ్యులు సభ దృష్టికి తెలియజేస్తునే ప్రజాసమస్యల పరిష్కారం చేయలేని మండల సమావేశ నిర్వహణ! ఎందుకని? నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ ఉదయ్ కుమార్ అధ్యక్షతన మంగళవారం నాడు మండల పరిషత్ కార్యా లయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నప్పటికీ స్థానిక సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థాయిలో మా ప్రజాప్రతినిధులకు విస్మరిస్తున్నా రని గత సమావేశాల్లో సైతం ఇదే విషయమై మండల సమావేశంలో తెలియజేసినప్పటికీ నేటికీ ఎటువంటి ఫలితం లేదని పలువురు సభ్యులు నిస్పాహతను వ్యక్తం చేస్తున్నారు. పద్ద పంచాయతీలో నీటి సౌకర్యం లేదని బోరులున్నప్పటికీ త్రాగునీరు అంతంత మాత్రమేనని తద్వారా తమ గ్రామంలో చాలా వరకు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని మాకు మరో మూడు బోరులను మంజూరు చేయాలని సర్పంచ్ రామచంద్ర మజ్జి కోరారు. మండల స్థాయిలో తనో ప్రజా 'ప్రతినిధి'గా కొనసాగు తున్నానని, తాను ప్రభుత్వం ఇచ్చిన ఓ కీలక పదవిలోనున్నానంటునే అధికారులు ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీనబంధుపురం ఎంపీటీసీ ప్రతినిధి నక్క బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన వారికి అందిస్తున్న పెన్షన్ పథకం పొందేందుకై నకిలీ సదరం ధృవపత్రాల ద్వారా పొంది పెన్షన్ పొందుతున్నా వ్యవహారమై విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే నడసంద్ర గ్రామంలో మంగళవారం నాడు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి హాజరయ్యారు. కూతవేటు దూరంలోనున్న మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కారానికై ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి రాకపోవడంపై పలువురు ఈ విషయమై చర్చించుకుంటున్నారు. పలు శాఖల పద్దులపై సమావేశంలో చర్చ తూతూమంత్రంగానే కొన సాగిందని సభ్యులు చర్చించుకుంటున్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ రానా ఈశ్వరమ్మ ఉదయ్ కుమార్‌తో పాటు జడ్పిటిసి సభ్యులు గూడ ఎండయ్య, ఎంపీడీవో చంద్రకుమారి, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

మోడల్ స్కూల్‌లో ప్యానల్ తనిఖీలో పాల్గొన్న పగడాలమ్మ

విశాలాంధ్ర-పాతపట్నం: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను టెక్కలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ తనిఖీ నిర్వ హించారు. అన్ని తరగతులను బోధించే ఉపాధ్యాయుల బోధనను, తరగతి గది లో విద్యా విధానం ను సబ్జెక్టు నిపుణులు ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, అధ్యాపకుల బోధన సామర్థ్యాలను, పాఠాలు చెప్పే విధానాన్ని ప్రత్యేక విషయ నిపుణుల చే పరిశీలించారు. విద్యార్థుల నోట్‌బుక్స్, ప్రాజెక్ట్ వర్క్ విద్యార్థుల కృత్యాలు, సైన్స్ ల్యాబ్, మాథ్స్ లాబ్ ఉపాధ్యాయుల,విద్యార్థుల హాజరు రిజిస్టర్‌లను, కార్యాలయ రికార్డులను పరిశీలించారు. అనంతరం అధ్యాపకులతో ఉపవిద్యా శాఖాధికారి సమావేశం అయ్యారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ ఇన్స్‌పెక్షన్ పర్యవేక్షకులు ఎన్. కుమార స్వామి , పాఠశాల ప్రిన్సిపాల్ కె.వి రత్న కుమారి, ఇంగ్లీష్ , తెలుగు, లెక్కలు, సైన్స్, సోషల్ సబ్జెక్టు నిపుణులు పాల్గొన్నారు.

యువతి మృతిపై దర్యాప్తు

విశాలాంధ్ర-మెళియాపుట్టి : మండలంలోని ముకుందపురం పంచాయతీ పరిధిలో గల పరసనాపురం గ్రామానికి చెందిన జన్ని అశ్విని (21) అనే యువతి సోమవారం మృతి చెందిన నేపథ్యంలో మంగళవారం స్థానిక తహశీల్దారు సరోజిని, పాతపాట్నం సీఐ వినోదుబాబు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం కుటుంబ సభ్యులను విచారించడంతో వరకట్న వేదింపులతోనే తన కూతురు మృతి చెందినట్టు వారు ఆరోపించి నట్టు తహశీల్దారు సరోజినీ తెలిపారు. అనుమానాస్పద మృతి కావడంతో పాతపట్నం లోని సామాజిక ఆసుపత్రికి శవపంచనామాకు తరలించారు. అనంతరం డీఎస్పీ గ్రామాన్ని సందర్శించి విచారించారు. శవపంచనామా నివేదిక మేరకు తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు దిశ డీఎస్పీ వాసుదేవరావు తెలిపారు. ఈ సందర్భనలో ఆయనతో పాటు స్థానిక సీఐ వినోదుబాబు, ఎస్ఐ రాజేష్, ఆర్ఐ వైకుంఠరావు, సిబ్బంది తదితరులున్నారు.

కేసులెన్ని పెట్టినా భయపడేది లేదు...

విశాలాంధ్ర-కొత్తూరు : తమ అధినేత చంద్రబాబునాయుడుపైన, నాయుకులు పైన ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు రానున్న ఎన్నికల్లో గద్దె దించడం ఖాయమని పాతపట్నం నియోజిక వర్గ టీడీపీ ఇంచర్జి, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అన్నారు. మంగ్గవారం ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌లో ఎలాంటి అవకతవకలు జరగలేదు, రిమాండ్ రిపోర్ట్‌లో ఒకో పేజీలో ఒకొక్కలాగా చంద్రబాబునాయుడు అక్రమాలకు పాల్పడ్డారు అని చూపించారు. ఇప్పటివరకు ఈ కేసులో ఇలాంటి ఆధారాలు సీఐడీ చూపించలేక పోయారన్నారు తమ అధినేత బాబు కడిగిన ముత్యంలా. బైటకు వస్తారు. న్యాయం గెలుస్తుంది అన్నారు. వ్యవస్థలను ఎవరు మేనేజ్ చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. ప్రజా క్షేత్రంలో తెలుగు దేశందే గెలుపు ఎప్పుడు ఎన్నికలు పెట్టినా మేము సిద్ధం అని మాజీ ఎమ్మెల్యే కలమట అన్నారు ఫైబర్ గ్రిడ్‌లో కూడా ఎలాంటి అక్రమాలు లేవు అతి చవుకుగా ప్రజలకు ఇంటర్నెట్, టివి, ఫోన్ సౌకర్యం. అందుబాటులోకి వచ్చింది ఈ ప్రాజెక్ట్ వల్ల 9 వందల కోట్ల రూపాయిలు ప్రభుత్వానికి ఆదాయం లభించింది అని అన్నారు లేని రాని పైసా ఖర్చు పెట్టని రింగ్‌రోడ్‌లో అవకతవకలు, అక్రమాలు ఏమిటన్నారు. రాజకీయ కక్షతోనే బాబుపై అక్రమ కేసులు పెట్టారు. ఈ కేసులవల్ల బాబు గానీ, కెడార్ గానీ బయపడదు అని మాజీ ఎమ్మెల్యే కలమట అన్నారు కాగా మీడియా సమావేశం అనంతరం కలమటతోపాటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ,బాబుకు అనుకూలంగా నినాదాలు చేశారు ఈ మీడియా సమావేశంలో టిడిపి మండల కమిటీ అధ్యక్షులు పాత్రు కొండ మోహన్ రావు, స్థానిక నాయుకులు చొడవరపు లోకేష్, కృష్ణ, పెద్దిన అమర్, మడపాన రాజారావు, రమణ తదితులున్నారు.

ప్రకృతి వ్యవసాయంలో కషాయాలే మేలు అంటున్న రైతులు

విశాలాంధ్ర-గార: మండలం పూసర్లపాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు చేత కషాయాలను తయారు చేయించారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్చార్జి గున్నమ్మ మాట్లాడుతూ గ్రామంలో రైతులు చేత బ్రహ్మాస్త్రాన్ని తయారు చేయించామని ఈ కషాయం పిచికారి చేయడం వలన పంటలో వచ్చే గొంగళి పురుగులు నివారణ అవుతాయని తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాల్లో కషాయాలు తయారు చేసుకుని పిచికారీ చేయడం వలన మేలైన ఫలితాలు వస్తున్నాయని అంటున్నారు. రైతులతో పంటలలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరించడానికి అవసరమైన ప్రోత్సాహాన్ని ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ మరియు సిబ్బంది అరుణ, కృష్ణవేణి పాల్గొన్నారు.

పొలం వద్ద కషాయాలు తయారు చేస్తున్న రైతులు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలం ఫరీద్ పేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులతో పొలం దగ్గర కషాయాలు తయారు చేయించారు. ఈ సందర్భంగా సిబ్బంది వెంకటరమణ, పూర్ణ మరియు రాజేశ్వరి మాట్లాడుతూ కూరగాయలలో వచ్చే గొంగళిపురుగు మరియు కాయ తొలుచు పురుగు నివారణకు అగ్నిఅస్త్రం కషాయాన్ని తయారు చేయించామని తెలిపారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో తమ చుట్టూ దొరికే సహజ వనరులతో పలు రకాల కషాయాలు తయారు చేసుకుని పంటలపై పిచికారి చేయడం వలన ఖర్చు లేకుండానే పురుగు, తెగుళ్లను సమర్థవంతంగా నివారించవచ్చునని అన్నారు. రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో కంతం సాగు చేస్తూ పలు పంటల వేసుకొని అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని తెలిపారు.

నైపుణ్య కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డిగ్రీ పీజీ చదివిన నిరుద్యోగ యువతకు ఏపీ ఎస్ ఎస్ డి సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టిటిడిసి ఎచ్చెర్ల లోని నైపుణ్య కళాశాలలో పేషంట్ రిలేషన్ అసోసియేట్ కోర్సులో ఈనెల 25వ తేదీ నుంచి శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.బి సాయి శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు 20 - 28 ఏళ్ల వయసు గల యువతకు మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఈ శిక్షణాకారంలో ఉచిత భోజనం వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు ఇతర వివరాల కోసం ఫోన్ నెంబర్లు 82476 56581, 76809 45357 కు సంప్రదించాలన్నారు.

చెడుపై మంచి గెలుస్తుంది..

టిడిపి జిల్లా అధ్యక్షుడు రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందని జిల్లా టిడిపి అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ గడిచిన నెల రోజులుగా టీడీపీ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం చంద్రబాబు త్వరగా జైలు నుండి విడుదల కావాలని కోరుతూ పార్టీ నాయకులతో కలిసి రవికుమార్ పూజలు చేపట్టారు. పట్టణ ప్రజల ఆరాధ్య దైవం పాలపోలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. స్థానిక న్యూరాణి మసీదులో నమాజ్ చేపట్టారు. అనంతరం రైతు బజార్ సమీపంలో ఉన్న ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థన జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారం చేపట్టాక విధ్వంశాలు విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు కు రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక అక్రమ కేసులు బనాయించి నిబంధనలకు విరుద్ధంగా జైల్లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సైకో ముఖ్యమంత్రి ఎన్ని అరాచకాలు సృష్టించిన, ఎన్ని అక్రమ కేసులు బనాయించినా చివరకు న్యాయమే గెలుస్తుందని చంద్రబాబు కడిగిన ముత్యముల బయటికి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బోర గోవిందరావు, సనపల ఢిల్లేశ్వరరావు, తమ్మినేని చంద్రశేఖర్, ఎండ అప్పలనాయుడు, షేక్ మాలిక్, రాడ విజయ్, జీడి ప్రసాద్, బోయిన బాల, పి వి వి ప్రసాద్, తంగి గురయ్య, నాగళ్ళ మురళీ తదితరులు పాల్గొన్నారు.